RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 110 పేజీలు - 08 బుధవారం 18 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



## మీ సాయం మాకక్కర లేదు..

అమెరికా చాలా శక్తివంతమైన దేశం

హర్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం

మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక

**తొలి అక్షరం/వాషింగ్టన్,మార్చి17:** హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

## అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

సిఎం రేవంత్‌ను తీసుకు వస్తా..

కెసిఆర్‌ను మీరు తీసుకు రావాలి

మండలిలో మహేశ్ గౌడ్ ఆవేశపూరిత ప్రసంగం



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 17:** అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం..అందుకు మీరు సిద్దమేనా అంటూ శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసు సిగ్గు చేటని, బిఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. గత పదేళ్లలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను డ్రగ్ టెస్టుకు సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తానని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమా? అని మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. 'మీరు మీ నాయకుడిని డ్రగ్స్ టెస్టుకు తీసుకురండి. మిగతా2లో...

## కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

- గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు
- మేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 17:** గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నా రని అన్నారు. చేస్తున్న అభివృద్దిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల మిగతా2లో...

## కాంగ్రెస్ గ్యారెంటీలకు.. ప్రభుత్వానికి జీరో వాల్యూ

సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది..?

సిఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా..?

ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి

ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా..?

గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా..?

గవర్నర్ ప్రసంగంలోనే తప్పలు దొర్లితే ఎలా..?

ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి

420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది

ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి

తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 17:** తెలంగాణ శాసన సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీ లకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మిగతా2లో...

రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో

## కీలక నిర్ణయం

- విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం
- చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు


2లో

## అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

కాబూల్ ఆస్పత్రిపై

పాక్ వైమానిక దాడి

దాడిలో 400 మంది


మృత్యువాత

మంటల్లో చిక్కుకున్న

ఆస్పత్రి భవనం

దాడి ఘటనను

తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం



**తొలి అక్షరం/కాబూల్, 17:** అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ మిగతా2లో...

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం


- ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 17:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ , తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మిగతా2లో...

## లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన గవర్నర్



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 17:** తెలంగాణ లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. గవర్నర్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆహుతులను స్వయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇక్కడికి విచ్చేసిన విశిష్ట అతిథులకు, ఆహ్వానితులకు, లోక్ భవాని పరివార్ సభ్యులకు మరియు కళాకారులకు పేరు పేరున నాహృదయపూర్వక నమస్కారములు అని అన్నారు. మీ అందరికీ శ్రీ 'పరాభవ' నామసంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ నూతన సంవత్సరం మీ కుటుంబాల్లో ధన, ఆరోగ్య, సంతోషాలను నింపాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అరవై ఏళ్ల కాలచక్రంలో 'పరాభవ' 40 వ సంవత్సరం.. పరాభవ అంటే.. మిగతా2లో...

## దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే

పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం

ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 17:** ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత మిగతా2లో...

# అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తాను' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్‌కు చెందిన ఒక నాయకుడు పట్టుబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రశ్నించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు సరైన సందేశం ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. డ్రగ్స్ సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కోరారు. డ్రగ్స్ కేసుల్లో ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకు బీ–ఫారమ్ ఇచ్చే ముందు డ్రగ్స్ టెస్టులు చేయాలని సూచించారు. కొందరు నాయకులు డ్రగ్స్ వ్యాపారంలో నేరుగా పాల్గొంటున్నారనే ఆరోపణలు కూడా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. గాంధీ విగ్రహం అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించా రు. మూసీ నది పరిస్థితిపై కూడా స్పందిస్తూ.. అభివృద్ధి లేకపోతే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి, దేశానికి సేవ చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం తాత్కాలికమేనని, ప్రజలు వాస్తవాలను గుర్తిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ

(మొదటి పేజీ తరువాయి)

మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు. కాంగ్రెస్ నేతలు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు..



రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్ధాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా?ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి? బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధ మని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత అని తాము అనలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియోలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని అఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఫ్÷–గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఫ్÷–గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు.

# కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్–ఏ–ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కానీ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో తెలం గాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహత్‌అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూ డబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సాయం మాకక్కర లేదు..

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసి పుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

# లోక్‌భవన్‌లో ఉగాది ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి, విజయానికి పునాది వేసేదని అర్థం. ఈ సంవత్సరం మనందరి అభ్యున్నతి సంవత్సరంగా మారుతుందని నా విశ్వాసం అని గవర్నర్ శుక్లా ఆకాంక్షించారు. మన తెలంగాణ రాష్ట్రం మరియు దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. గత అనుభవాల నుండి నేర్చుకుంటూ, మరింత నిబద్ధతతో, సేవాభావంతో మన లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. ఉగాది అంటేనే కొత్త శకం. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి మన జీవితంలోని కష్ట సుఖాల కలయికను సూచిస్తుంది. ఈ ఏడాది రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో తెలంగాణ కళకళలాడాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్ రావాలని కోరారు. కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం. మంత్రుల మార్పులు, చేర్పుల్లో సీఎంకే పూర్తి స్వేచ్ఛ ఉందని శ్రీధర్‌బాబు అన్నారు.

# దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీం పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్–2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది.

# రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

- విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం
- చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు



**తొలి అక్షరం/ హైదరాబాద్, మార్చి 17 :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

# మల్లారెడ్డి కప్పు విజేతగా పీర్జాదిగూడ టీం



తొలి అక్షరం/మేడిపల్లి/ మార్చి 17: మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కల్పన దంపతుల 50వ వివాహ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో పీర్జాదిగూడ జట్టు విజేతగా నిలిచింది. పోచారం టిఆర్ఎస్ నాయకుడు సామల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ లో 60 జట్లకు పైగా పాల్గొనగా పీర్జాదిగూడ, ఘట్కేసర్ జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. మంగళవారం జరిగిన తుది పోరులో పీర్జాదిగూడ జట్టు ఘనవిజయం సాధించింది. టోర్నమెంట్ నిర్వాహకుడు సామల సందీప్ రెడ్డి విజేతకు ఒక లక్ష 11,111 రూపాయల బహుమతితో పాటు ట్రోఫీని, రన్నర్ జట్టుగా నిలిచిన ఘట్కేసర్ జట్టుకు 55,555 నగదు తో పాటు ట్రోపీని అందజేశారు. తమ నాయకుడు మల్లారెడ్డి వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని యువకుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలనే సంకల్పంతో ఈ టోర్నమెంట్ నిర్వహించామని నిర్వాహకుడు సామల సందీప్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# నూతన సిఐని సన్మానించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు



తొలి అక్షరం/మేడిపల్లి/ మార్చి17: మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన సిఐగా నియమితులైన శంకరయ్యతో పాటు ఏసీపీ మోహన్ కుమార్ ను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) మేడిపల్లి శాఖ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా పిలువబడే జర్నలిస్టులు సమాజానికి దిక్సూచిగా నిలవాలన్నారు. సమాజంలో జరిగే అన్యాయాలను అకృత్యాలను నిర్భయంగా బయటకు తీసి పేదల పక్షాన నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షయఱ ప్రతినిధులు ఉపేందర్,చంద్రశేఖర్ శ్రీనివాస్, వేద ప్రకాష్,భాను,కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలోని పలు గ్రామాలలో సేంద్రియ వ్యవసాయ సాగుకు ఎంపిక

**- మండల వ్యవసాయ అధికారి ఏ.నాగరాజు**



తొలి అక్షరం/నెక్కొండ మార్చి 17:వరంగల్ నెక్కొండ మండల కేంద్రంలో తేదీ 17/03/2026 రోజున నెక్కొండ రైతు వేదికలో వ్యవసాయ శాఖ - నెక్కొండ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయం సాగు కు ఎంపిక కాబడిన రెడ్లవాడ మరియు వెంకట్ నాయక్ తండా క్లస్టర్ ల రైతులకు ఫార్మర్ కిట్స్ పంపిణీనీ, నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్, మరియు వెంకట్ నాయక్ తండా సర్పంచ్ మాలు చే పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నెక్కొండ ఏ. నాగరాజు, ఏఈఓ లు యస్, రాజీవ్, ఏ. రాజేష్ , ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా: గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం

తొలి అక్షరం/రామన్నపేట మార్చి 17: 9,10,11, వార్డ్ లలోని లోవోల్టేజి సమస్య ను అధికారుల దృష్టి కి తీసుకెళ్లగా మంజూరయిన 25 వోల్టేజి ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు వరికుప్పల స్వామి,నల్ల ఎల్లేష్,కుంచం రమేష్, ఎల్లయ్య,సింగణబోయిన జంగయ్య, ఈర్లపల్లి మల్లయ్య ,చిన్నపాక సురేష్, నీరుడు నరేష్, బోనగిరి మహేష్ పాల్గొన్నారు.



# తడుగుల భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన బంజరుపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



తొలి అక్షరం/నెక్కొండ మార్చి 17: వరంగల్ జిల్లాని నెక్కొండ మండల పరిధిలోని బంజరుపల్లి గ్రామం ఎస్సీ కాలనీ కి చెందిన తడుగుల భాస్కర్ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. భాస్కర్ కుటుంబ సభ్యులైన ఇద్దరు కుమారులను ధైర్యం పరిచి మరియు చదువు చదువు ఒక్కటే పేద కుటుంబాలను ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేకూరుస్తుందని ధైర్యం చెప్పి కుమారులు ఇద్దరిని సముదాయించడం జరిగింది.కొద్ది నెలల క్రితం తల్లి మరణించడంతో ఇద్దరు కుమారులు అనాధలు అయిపోయారు. ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న తడుగుల సాంబరాజు వార్డ్ మెంబర్లు మహేశ్వరి రాజు మౌనిక రాజు స్వాతి అనిల్ ఉప స్వామి ఎరుకల రాజు అలుబోజు చిట్టిబాబు బోడ భాస్కర్ జంపయ్య,కాలనీ యూత్ ప్రెసిడెంట్ భాస్కర్, గజ్జల సంపత్ సార్,బాబు విక్రమ్, శివ సునీల్ క్రాంతి వీరస్వామి, అనిల్ నాగరాజు, బాలరాజు, వినోద్మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మరియు ఎస్సీ కాలనీ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# నూతన గృహప్రవేశం కార్యక్రమంనికి విచ్చేసిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

- మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్





తొలి అక్షరం/నెక్కొండ మార్చి 17:వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరలా ఉమా -ఉపేందర్ ల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంనికి విచ్చేసి శు భాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మాజీ పిఏ సి స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, బత్తుల సుబ్బారెడ్డి,వజ్రాల వెంకట్ రెడ్డి, మువ్వ పిచ్చిరెడ్డి మిన్న కంటి నవీన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాదులను దెబ్బతీస్తున్న గ్యాస్ కొరతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నివారించాలి

**గ్యాస్ కొరతను నివారించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి...**

**యుద్ధం వద్దు ప్రపంచశాంతి వర్ధిల్లాలని సుభాష్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన..**

**సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ**



తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 17:రామన్నపేటలోని సుభాష్ సెంటర్ వద్ద సిపిఐ కేంద్ర రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా అమెరికా సామ్రాజ్యవాద మొండి నిర్ణయాలకు వ్యతిరేకంగా ముందస్తు నిర్ణయాలు తీసుకోకుండా దేశ ప్రజలను అయోమయంలోకి నెట్టి గ్యాస్ ఇతర నిత్యావసర ధరలు పెరుగుటకు పరోక్షంగా కారణమైనందున నిరసనగా ఈరోజు సుభాష్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది, కేంద్ర ప్రభుత్వం యుద్ధ వాతావరణం ఏర్పడినప్పుడు ఎగుమతులు దిగుమతుల విషయంలో దేశానికి అవసరమైన పెట్రోల్ డీజిల్ గ్యాస్ దిగుమతులను ముందస్తుగానే గుర్తించి తగిన నిల్వలను ఏర్పాటు చేయకుండా దేశవ్యాప్తంగా ప్రజలను వారి జీవనోపాదులను దెబ్బ తినే విధంగా చేశారని గ్యాస్ కొరతను ముందస్తుగా గుర్తించకుండా కాలయాపన చేసి నిర్లక్ష్యంతో ప్రజలకు నానా ఇబ్బందులు సృష్టించారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ అన్నారు... అమెరికా ఇరాన్ పై చేస్తున్న దాడిని ఖండించి శాంతి వాతావరణం నెలకొనేలా చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కళ్యెం రామచంద్రం, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంత, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య,గంగాపురం యాదయ్య ,పల్లె మల్లేశం, పర్స సుదర్శన్, ఊట్కూరు కృష్ణ, ఊట్కూరు శీను, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్, కడమంచి జగన్నాథం,వీసం గాలయ్య, ఊట్కూరు శంకర్, జెల్లా అంబయ్య, శ్రావణ్ ,ఊట్కూరు శంకర్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన -ప్రభుత్వంలో యాసంగి రైతు భరోసా మార్గదర్శకాలు



తొలి అక్షరం/నెక్కొండ మార్చి 17:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో యాసంగి రైతు భరోసా మార్గదర్శకాలుప్రస్తుత యాసంగి సీజన్ కు సంబంధించి రైతు భరోసా పథకం ద్వారా ప్రభుత్వం నుండి రైతులకు ఎకరాకు 6000 రూపాయలను వారి ఖాతాలలో త్వరలో జమచేయనుంది, ఇందుకు సంబంధించి, ఈ సంవత్సరం తేదీ 28-02-2026 వరకు క్రొత్త వ్యవసాయ పాస్ బుక్ పొందిన రైతులు వారి యొక్క బ్యాంకు పాస్ బుక్ మొదట పేజీ కాపీ, పట్టాదారు పాస్ బుక్ కాపీ, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ లతో సంబంధిత ఏఈఓ లకు ఈ నెల 22 లోపు ఇవ్వాలి. ఇంతకు ముందు రైతు భరోసా పొందుచున్న రైతులు దరఖాస్తు చేయనవసరం లేదు. అదేవిధంగా రైతు భరోసా లో బ్యాంక్ అకౌంట్ మార్పు చేయాలనుకునేవారు, మొబైల్ నెంబర్ మార్చుకునేవారు , దరఖాస్తు చేసుకోవాలీ.. ఏ.నాగరాజు మండల వ్యవసాయ అధికారి నెక్కొండ.

# సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు



తొలి అక్షరం/పినపాక, మార్చి 17: పినపాక మండలం జానంపేట గ్రామంలో రైతులకు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం కొనసాగించేలా ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు ముఖ్య అతిథిగా హాజరై సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని, సేంద్రియ పద్ధతులు రైతులకు దీర్ఘకాలంలో లాభదాయకమని తెలిపారు.సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించే పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో పాటు, ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని ఆయన వివరించారు. రైతులు సహజ వనరులను వినియోగిస్తూ తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయని సూచించారు.ఈ సందర్భంగా ఇప్పటికే సేంద్రియ వ్యవసాయం చేపడుతున్న రైతులను అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు. వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా ప్రోత్సహించారు. గ్రామంలోని మరిన్ని రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏఈవోలు, స్థానిక సర్పంచ్ ఉమా మహేశ్వరి, మల్లారం సర్పంచ్ ఇర్పా సాంబశివరావు, అమరారం సర్పంచ్ ప్రసాద్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# గ్రామ బొడ్రాయి పున:ప్రతిష్ట స్థాపనకు శ్రీకారం

- చిన్న కోర్పుల్ గ్రామ సర్పంచ్ బానోత్ అనిత -బద్రు నాయక్



తొలి అక్షరం /నెక్కొండ మార్చి 17: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోల్ గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలందరికీ నమస్కారం, సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఇచ్చిన మాట ప్రకారంగా బొడ్రాయి మరియు ముత్యాలమ్మ ప్రతిష్టాపన కు ముహూర్తం కరారు చేయడం జరిగింది. ముహూర్త తేదీలు11-05-2026 సోమవారం నుండి ప్రారంభం 12-05-2026మంగళవారం 13-05-2026 బుధవారం బొడ్రాయి ప్రతిష్టాపన మరియు బోనాలు.14-05-2026 గురువారం డిన్నర్. కావున ఈ యొక్క తేదీలను అయ్యగార్ల చేత ఖరారు చేయడం జరిగింది. గ్రామస్తులు అందరూ కూడా నాకు సహకరించి, ఈ యొక్క బొడ్రాయి మరియు ముత్యాలమ్మ ప్రతిష్టాపన, పండుగను ఘనంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పైన తెలిపిన తేదీల ప్రకారంగా ఆ నాలుగు రోజులలో మనం ఏ కార్యక్రమాలు చేస్తామనేది, కరపత్రాల రూపంలో గ్రామంలో ఇవ్వడం జరుగుతుంది. అని తెలియజేస్తూ, గ్రామ పెద్దలు గ్రామం పుర ప్రముఖులందరికీ తెలియజేయడం జరిగింది.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ సార్



తొలి అక్షరం/నెక్కొండ మార్చి 17: వరంగల్ జిల్లా నెక్కొండ మండల స్థానిక నెక్కొండ జమా ఉస్మానియా మసీద్ లో రంజాన్ మాసం పురస్కరించుకొని స్థానిక ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన, నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్ సార్ ఈ కార్యక్రమం లో మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ మహబూబ్ అలీ, షైక్ షబ్బీర్ ఎస్ డి శమీమ్ మహ్మద్ అన్వర్ మహ్మద్ ఇబ్రహీం మహ్మద్ అమీర్ ఎస్.కె యాకుబ్ పాషా ఎస్.కె అక్బర్, షైక్ అజీజ్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 17:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రోజు రాత్రి పార్వతి అమ్మవారికి శంభులింగేశ్వర స్వామికి ఘనంగ కళ్యాణం నిర్వాహించారు. .స్వామి వారికి వెల్లంకి గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ ఇంటి నుండి ఊరేగింపుగా వచ్చి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు .2001-02 పదవ తరగతి బ్యాచ్ అన్నప్రసాధ వితరన కార్యక్రమం నిర్వహించారు. జంగి రెడ్డి టీం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎడ్ల శిల్పా - మహేందర్ రెడ్డి దంపతులు గ్రామ సర్పంచ్ ఇడెం రాధా - శ్రీనివాస్ దంపతులు ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీ అద్యక్షు కార్యదర్శులు,దేవాలయ కమిటి చైర్మన్ వనం సత్తయ్య , గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

**- దామరోజు. వీరాచారి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు**



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 17:**రామన్నపేట నియోజకవర్గాన్ని తప్పకుండా ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు దామరోజు .వీరాచారి తెలిపినారు ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా రామన్నపేట నియోజకవర్గం కొనసాగింది ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో భాగంగా రామన్నపేట ను మార్చి నకిరేకల్ చేశారు అదేవిధంగా కొనసాగుతున్న రామన్నపేట నియోజకవర్గాన్ని మార్చడం బాధాకరం కావున నియోజకవర్గ ఏర్పాటుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరఫున మద్దతు తెలుపుతున్నట్లు పత్రికా ప్రకటనలో తెలిపినారు

## లారీ, ఆటో ఢీ యువకుడు మృతి



**తొలి అక్షరం/పినపాక, మార్చి 17:**పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో, లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో నడుపుతున్న యువకుడు మర్రి సంజయ్ ఎల్చిరెడ్డిపల్లి గ్రామ నివాసి అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదానికి లారీ డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడపడం కారణమని మృతుని మేనమామ మద్దెబోయిన జంపయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## నేషనల్ సేవారత్న అవార్డు అందుకున్న ఇల్లటూరి మహేష్



**తొలి అక్షరం/పినపాక, మార్చి 17:** అశ్వాపురం మండలం, గొల్లగూడెం గ్రామం నిరుపేద దళిత కుటుంబానికి చెందిన ఇల్లటూరు మహేష్ వృత్తిరీత్యా ఆర్టీసీ లో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అయన సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమి వారు 2026 సంవత్సరానికి గాను జాతీయ అవార్డు ప్రదానం చేయబడింది. ఈ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ (బి ఎస్ ఏ) జాతీయ అధ్యక్షుడు నల్లా రాధా కృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా: యు. సుబ్రమణియన్ 15 మార్చి 2026న తిరుపతి, ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన బహుజన రచయితల 8వ దక్షిణ భారత సదస్సులో ప్రదానం చేశారు.సదస్సులో మాట్లాడిన నల్లా రాధా కృష్ణ, బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీలు అలాగే ప్రజా కార్యకర్తలు, సామాజిక సేవకులు, కవులు, రచయితలను ప్రోత్సహించేందుకు అవార్డులు అందజేస్తుందని తెలిపారు.ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారు 600 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీత ఇల్లటూరి మహేష్ నీతి నిజాయితిని, అయన చేస్తున్న వృత్తిలో క్రమశిక్షణ, సేవాగుణం గుర్తించి,బహుజన సాహిత్య అకాడమీ నుండి ఈ ప్రతిష్టాత్మక జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్నందుకు మండల ప్రజలతో పాటు బంధువులు, మిత్రులు, తోటి కార్మికులు హర్షం వ్యక్తం చేసారు . ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు నల్లా రాధా కృష్ణ, దక్షిణ భారత ప్రధాన కార్యదర్శి జి. విష్ణు వర్ధన్, సోమ్ పుతియాత్, ఎస్. కలారాణి, ఎన్ డి. వెంకమ్మ, డా: ఎస్ ఎం. కార్తికేయన్ పాల్గొన్నారు.

## భక్తి పరవశంలో మహా అన్నదానం కోరిన వరాలు ప్రసాదించే అభయ ఆంజనేయ స్వామి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 17:** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధల మధ్య మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి దాతలుగా విజయభాస్కర వర్మ, వెంకట దుర్గా వరలక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు కూతురు స్వర్ణ అల్లుడు సూర్య వెంకట రామ వర్మ, కుమారుడు అన్వేష్ కోడలు సాయి రవళి, మనవరాలు రుతిక్క వర్మలు పాల్గొని విశేషంగా సేవలు అందించారు.ఈ సందర్భంగా వెంకట దుర్గా వరలక్ష్మి మాట్లాడుతూ, "శ్రీ అభయ ఆంజనేయ స్వామి దర్శించుకున్న ప్రతి భక్తుడికి అపారమైన శాంతి, ఆనందం కలుగుతుంది. భక్తి భావంతో ఏ కోరిక కోరినా స్వామి వారు తప్పక తీర్చుతారు. మా కుటుంబం ఎప్పటికీ ఈ స్వామి కృపకు ఋణపడి ఉంటుంది" అని భావోద్వేగంగా తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా భక్తులకు సేవ చేయడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని చెప్పారు.అనంతరం ఆలయ అర్చకులు రామ స్వామి, అనిల్ స్వామి, పవన్ స్వామి మాట్లాడుతూ, "ఈ ఆలయం విశేషమైన పవిత్రతను కలిగి ఉంది. అభయ ఆంజనేయ స్వామి భక్తులను కష్టకాలాల్లో రక్షించే దైవంగా పేరుపొందారు. స్వామి వారి ఆలయంలో జరిగే ప్రతి సేవ, ప్రతి పూజ భక్తుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తుంది" అని తెలిపారు.అలాగే వారు ఇంకా పేర్కొంటూ, "నిత్యం స్వామి దర్శనం చేసుకునే వారికి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతులు ప్రసాదించే ఈ క్షేత్రం భక్తులకు కల్పవృక్షంలా నిలుస్తోంది" అని అన్నారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించి, స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆలయం మొత్తం భక్తి నినాదాలతో మార్మోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

**● పెద్దవంగర తహసీల్దార్‌కు బీజేపీ వినతి పత్రం అందజేత**



**తొలి అక్షరం/పెద్దవంగర మార్చి 17 :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పెద్దవంగర మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కట్టోజు భాస్కరా చారి మాట్లాడుతూ గత రెండున్నర ఏళ్లుగా యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని చెప్పి ప్రభుత్వం విస్మరించడం సరికాదని విమర్శించారు. అర్హులైన నిరుద్యోగులకు వెంటనే భృతి చెల్లించడంతో పాటు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసేందుకు తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు:సంక్షేమ పెన్షన్లు: వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులకు పెండింగ్‌లో ఉన్న కొత్త పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలి.కార్యాలయ భవనాలు: మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న ఎమ్మార్వో మరియు ఎంపీడీవో కార్యాలయ భవన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి.ప్రజా సౌకర్యాలు: స్థానికంగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలి.ఈ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, పేరుకుపోయిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బి జె వై ఎం మండల అధ్యక్షుడు మెరుగు సందీప్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వెంకన్న, కార్యదర్శి శ్యామ్, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ సాయి ప్రసన్న చారి, రాజు, అశోక్ మరియు ఇతర బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## మార్చి 22న మాల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మానసభ

**● జాతీయ మాలమహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 17:** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన మాల సామాజికవర్గ ప్రజాప్రతినిధులను గౌరవించుకునేందుకు ఈ నెల 22వ తేదీన భారీ "ఆత్మీయ సన్మానసభ" నిర్వహించనున్నట్లు జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ ప్రకటించారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మార్చి 22 ఆదివారం సమయం: ఉదయం 10:00 గంటలకు పెరమాండ్ల జగన్నాథ భవనం సిపిఎం కార్యాలయం మహబూబాబాద్ జిల్లా కేంద్రం.జిల్లా పరిధిలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వైస్ చైర్మన్‌లు మరియు వార్డు సభ్యులను సన్మానించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, సమాజ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు."మాల సామాజికవర్గ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులు, వివిధ మండలాల బాధ్యులు అందరూ సకాలంలో హాజరై ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎనమాల రాకేష్, మండల అధ్యక్షులు అనపర్తి నాగేష్, తొర్రూరు పట్టణ అధ్యక్షులు గార అనిల్, సీనియర్ నాయకులు అడ్వకేట్ గంపల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ నటుడు సుమన్‌తో డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ భేటీ సామాజిక సేవలకు అభినందనలు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 17:** ప్రముఖ సినీ నటుడు, మార్షల్ ఆర్ట్స్ నేషనల్ చైర్మన్ సుమన్ తో 'హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా' జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న మార్పులు, మానవ హక్కుల రక్షణపై వీరిద్దరి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది.సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ మంగళపల్లి హుస్సేన్‌ను హీరో సుమన్ శాలువాతో సత్కరించి, ఆయన సేవలను అభినందించారు.తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా విద్యార్థులు, మహిళలు, బాలలు మరియు వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కల్పిస్తున్న తీరును సుమన్ కొనియాడారు.సమాజానికి పెను సవాలుగా మారిన డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఈ టీం చేస్తున్న పోరాటాన్ని సుమన్ ప్రత్యేకంగా మెచ్చుకున్నారు."ప్రజలకు వారి హక్కుల పట్ల చైతన్యం కల్పించడం గొప్ప విషయం. ముఖ్యంగా యువతను డ్రగ్స్ బారి నుండి రక్షించేందుకు చేస్తున్న కృషి అభినందనీయం.ఈ భేటీలో వివిధ జిల్లాల ప్రతినిధులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులురాష్ట్ర కమిటీ: దేశగాని అశోక్ కుమార్,జిల్లాల ప్రతినిధులు పాషా,వరంగల్ రామరాజు, సాయి మహబూబాబాద్, అనిల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు. ఇతర సభ్యులు: కోఆర్డినేటర్ మధు, చిగురు మామిడి లింగమూర్తి, కిషన్ తదితరులు. పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంతోనే అధిక లాభాలు

**ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్**

**బూర్గుల రైతు వేదికలో రైతులకు కిట్ల పంపిణీ**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి17:** రైతులు రసాయన ఎరువులను వీడి ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఆర్జించవచ్చని మండల వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని బూర్గుల రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వ పథకమైన నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ కింద ఎంపికైన 125 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ నిషాంత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కిట్లలో జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం తయారీకి అవసరమైన పదార్థాలతో పాటు వాటి వినియోగంపై పూర్తి స్థాయి సూచనలు ఉన్నాయని తెలిపారు. రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక మెళకువలు, ప్రభుత్వ రాయితీలపై అవగాహన కల్పించారు. పెట్టుబడి లేని వ్యవసాయానికి అవసరమైన ద్రావణాల తయారీకి ఈ కిట్లు ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాంబాబు, తేజ్ కుమార్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా నర్సంపేటకే మంత్రి పదవి?

**- అభిమాన నాయకుడు దొంతి మాధవ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటున్న.**

**- చిన్నకోర్పోల్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి గౌడ్.**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 17:** వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర తొలి సార్వత్రిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి తొలిస్వతంత్ర ఎమ్మెల్యేగా గెలుపొందిన, గౌరవనీయులు ప్రస్తుతం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మంత్రిగా అవకాశం కల్పించాలని,నెక్కొండ మండలం చిన్న కొర్పోల్ గ్రామ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి, కొయ్యడ ఐలయ్య గౌడ్ లు కాంగ్రెస్ జాతీయ రాష్ట్ర నాయకులు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి స్వాతంత్ర ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన దొంతి మాధవరెడ్డి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. తెలంగాణ ఏర్పడ్డాక నర్సంపేట కి తొలి ఎమ్మెల్యేగా 130 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి గత 50 ఏళ్లుగా నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవలేదు. మన అందరికీ తెలుసు కానీ కాంగ్రెస్ పార్టీని 40 ఏళ్లుగా ఒకే పార్టీని నమ్మిన వ్యక్తిగా వరంగల్ జిల్లాలోని నికార్స్ అంటే మాధవరెడ్డి మాధవరెడ్డి అంటే నికార్సైన నాయకుడని పేరుపొందిన వ్యక్తిగా వరంగల్ జిల్లా ప్రజలకు అందరికీ తెలిసిన విషయం. వరంగల్ జిల్లా ప్రజలకి ప్రజా ప్రతినిధులకి దొంతి మాధవ రెడ్డి అత్యంత సన్నిహితుడుగా ఉంటారని మనందరికీ తెలుసు అలాగే 2014లో స్వతంత్ర ఎమ్మెల్యే గెలిచి టిఆర్ఎస్ అధికారంలో ఉన్నా కూడా మంత్రి పదవి ఇస్తా అన్న కూడా టిఆర్ఎస్ పార్టీకి వెళ్లలేదు. అదే టికెట్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వకున్నా కూడా గెలిచి మళ్ళీ కాంగ్రెస్లో చేరిన గొప్ప నాయకుడిగా,పేరు సంపాదించుకున్న వ్యక్తి 50 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీకి జెండా ఎగరలేదు, సర్సంపేట గడ్డమీద 2023-24 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి విజయం సాధించిన వ్యక్తిగా చరిత్ర తిరగరాసిన వ్యక్తిగా మాధవ రెడ్డి కి పేరు ఉంది. రాజకీయాల అంటే ఇలా ఉండాలని ధర్మ మార్గాలు పాటించే వ్యక్తిగా మాధవ రెడ్డి విధివిధానాలు ఉంటాయని ఆయన నిజాయితీ నిబద్ధత జిల్లా ప్రజల మనసులు ఆకర్షించాయిఅన్ని రాజకీయ పార్టీల నాయకులు దొంతి మాధవరెడ్డి అంటేనే సలాం కొట్టే తీరుగా ఆయన వ్యక్తిత్వం విధివిధానం నిబద్ధత, నిజాయితీ,ఆప్యాయత రాజకీయాలకు అతీతంగా, మాధవరెడ్డి కి గౌరవం ఉందిగతంలో కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేటలో మాధవ రెడ్డి కి నర్సంపేట ప్రజల అభిమానిని చూసి సంబరపడి మాధవరెడ్డి అంటేనే నికార్సైన అయిన నాయకుడు నిజాయితీ గల వ్యక్తి అని ప్రస్తావించిన విషయం అందరికీ తెలుసుజప్రస్తుతం క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా మాధవ రెడ్డి కి ఉన్న ప్రజా బలాన్ని చూసి ఆయన వింటున్నా ప్రజల అండను గుర్తించి మాధవ్ అన్నకు కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ నుంత్రి పదవి ఇచ్చేట్టుగా మేమందరం నాయకత్వానికి చెప్తామని కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారు ప్రస్తావించిన విషయం కూడా తెలుసు ఇలాంటి నాయకుడికి రాష్ట్ర నాయకత్వం గౌరవించుకోవడం చాలా ముఖ్యం రాజకీయ నాయకుల్లో నిజాయితీగల వ్యక్తులను గౌరవ గౌరవాలు కట్టి పెడితే ఆ నాయకులను చూసి రాబోయే యువకులు కూడా ఆదర్శంగా ఉండేలా, యువ నాయకులు నేర్చుకుంటారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే నిజాయితీ నిబద్ధత కాంగ్రెస్ పార్టీ మీద అభిమానం ఉన్న నాయకులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తారని, దేశ ప్రజలందరికీ తెలిసిన విషయం కాబట్టి ఈ సాంప్రదాయాన్ని మనం కాపాడాల్సిందిగా, నిజాయితీగల నాయకులకు అవకాశాలు ఇవ్వాల్సిందిగా కోరుకుంటున్నాను.పార్టీ ఫిరాయింపుదారులకు రాజకీయ పార్టీలు కల్పిస్తే సమాజంలో రాజకీయాలంటే విలువ లేకుండా పోతుంది అన్న విషయం కూడా తెలుసు కాబట్టి నిజాయితీ గల వ్యక్తి అయినటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి ప్రస్తుతం ఏప్రిల్ 4 జరుగుతున్న క్యాబినెట్ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిస్తారని నిజాయితీగల వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తారని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము దయచేసి పార్టీ నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ మీద అభిమానం ఉన్న నాయకులకు కష్టపడి అర్హత ఉన్న నాయకులను గుర్తించాలి. పార్టీ ఫిరాయింపు దారులకు డబ్బున్న వారికి చూసి గౌరవాలు ఇవ్వకూడదు.అని ఈ సాంప్రదాయాలు ప్రజాస్వా మ్యానికి పెను ప్రమాదం నిజాయితీ గల నాయకులకు నిస్వార్ధ సేవకులకు రాజకీయ నిబద్ధత కలిగిన వ్యక్తులకే గౌరవప్రదాలు అందజేయాలి రాజకీయ పార్టీలు అప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.ముఖ్యంగా మాధవ రెడ్డి కి మంత్రివర్గ విస్తరణలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి మరియు ఇన్చార్జి మీనాక్షి నటరాజాన్ కి మరియు టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి 100% రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మంత్రిగా అవకాశం కల్పిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న.



# వంద పడకల ఆసుపత్రి హామీ ఇచ్చేదాకా దీక్ష విరమించేది లేదు

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లెల పెంటయ్య**

**నిరవధిక నిరాహార దీక్షలకు పెరుగుతున్న ప్రజాదరణ**

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 17:** ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇచ్చేదాకా నిరవధిక దీక్షలు విరమించేది లేదని ప్రాణాలు పోయినా దీక్ష కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలోని చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరిన సందర్భంలో మండలంలోని వివిధ రంగాల సంస్థలు, ప్రజల నుండి ప్రజాదరణ పెరుగుతుందని అన్నారు. దీక్షలు రెండో రోజుకు చేరిన సందర్భంగా వివేకానంద డివైన్ మోడల్ స్కూల్, డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు, మండల పాత్రికేయులు,మండల మెడికల్ షాప్స్(కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్) మండల అసోసియేషన్ సభ్యులు, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, లాయర్స్ యూనియన్ అసోసియేషన్ నాయకులు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ,పూల బండ్ల షాప్ల మహిళలు స్వచ్ఛందంగా నిరవధిక నిరాహార దీక్షలో శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఒకవైపు నాయకుల ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడం ప్రజాపాలనలో ప్రజల కోసం పోరాటానికి మద్దతు తెలపకపోవడం విచారకరమని అన్నారు. వంద పడకల ఆస్పత్రి కొరకు ప్రజాప్రతినిధులు అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని లేని పక్షంలో రామన్నపేట మండల బందుకు పిలుపునిచ్చి వివిధ రంగాల ప్రజలను, మేధావులను,వివిధ రాజకీయ పార్టీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దీక్ష సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, గొరిగె సోములు,వేముల సైదులు,శానగొండ రాము ఉన్నారు. మద్దతు తెలిపిన వారిలో వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ తిరగడం మల్లికార్జున్,స్కూల్ యాజమాన్యం పిట్టల మత్స్యగిరి, మండల మెడికల్ షాప్స్ యజమాన్యం రాపోలు రమేష్,నరసింహ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, లాయర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు మామిడి వెంకటరెడ్డి, పాల్వంచ జగతయ్య,పూల బండ్ల షాప్ మహిళలు శంకరమ్మ, లక్ష్మమ్మ తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు **క్షీణిస్తున్న నాయకుల ఆరోగ్యం** నిరవధిక దీక్షలో కూర్చున్న నాయకుల ఆరోగ్యం క్షీణిస్తుందని యాత్ర సభ్యులలో ఒకరికి బి.పి లెవెల్స్ ఎచ్చుతగ్గులవుతున్నాయని,ఇద్దరు వ్యక్తులకు షుగర్ లేవల్స్ తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారుదీక్షలలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్బురి అంజయ్య మండల నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్,గాదె నరేందర్, పులి భిక్షం,ఎండి రషీద్ ,బొడిగె రజిత, నీల ఐలయ్య,మునుకుంట్ల లెనిన్,పావురాల మత్స్యగిరి గంటపాక శివకుమార్ పుట్టల ఉదయ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు









# నెక్కొండమండల రెవెన్యూ అధికారికి మండల బిజెపి నాయకుల వినతి

**- నెక్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాయిని అనూష -అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్, సమక్షంలో మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించడం జరిగిందివిషయం : నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలని, అలాగే మండల రెవెన్యూ అధికారిగా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ తరఫున వినతి.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము.గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.అలాగే నివాస, ఆదాయ మరియు కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి.అందువల్ల పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని మనవి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, శ్రీరంగం సంపత్, ప్రధాన కార్యదర్శి, రాంపల్లి రాజగోపాల్ సీనియర్ నాయకులు, తాళ్లూరి లక్ష్మయ్య, అంబాల రామ్ గోపాల్, పనికేరా మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి బీసీ మోర్చా మండల అధ్యక్షులు జమ్ముల సుధాకర్, కుడికాల సుధీర్, మల్లం మల్లేష్, బొమ్మనపల్లి జయప్రకాష్, కొర్ర బాలు, కుమార్ నాగరాజు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 17:**పార్వతి శంకర స్వామి గుట్ట పైన మాస శివరాత్రి సందర్భంగ ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం మాట్లాడుతూ అమ్మవారి యొక్క దీవెనలు గ్రామ ప్రజల పైన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపినారు ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధస్వామి, సింగణబోయిన గణేష్ యాదవ్, రాజన్నగారి రమేష్, ఆలయ అధ్యక్షులు సింగణబోయిన పాండరి యాదవ్, జోగు నర్సింహా, మర్రి శంకర్,మారసని శ్రీను,గోగికార్ నర్సోజీ,బొల్ల నర్సింహా,మండల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు...



**తొలి అక్షరం/కరీంనగర,మార్చి17:**సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో హిందూ సమ్మేళనం నిర్వహించడానికి కమిటీని ఏర్పాటు చేశారు.శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూసమ్మేలనసమితి గాఈ కమిటీ కి ఈ సందర్భంగా నామకరణం చేశారు. పుర ప్రముఖులు చందాసుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కమిటీ కి అధ్యక్షులుగా చొల్లేటి రమేష్ ,కార్యదర్శి గాబూట్ల పవన్ కుమార్, కోశాధికారిగా గంద్ర సత్యనారాయణమహిళా ప్రముఖులుగా బండపల్లి ఉదయ తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ్ సహవ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత, ఎందుకు నిర్వహించుకోవాలనే విషయంపైన అవగాహన కల్పించారు చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి,మండల కార్యవాహ మాదాసు విక్రమ్, మండలవ్యవస్థాప్రముఖ్ తాడెంఐలయ్య, శాఖా కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బాధితులకు అందరికీ న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు: రాకేష్ గైక్వాడ్

**తొలి అక్షరం/హైదరాబాద్ మార్చి17:** ఖమ్మం జిల్లా వెలుగు మట్ల బాధితులందరికీ న్యాయం జరిగే వరకూ కవితక్క పోరాటం ఆగదని హరి బోలి డివిజన్ యువ నాయకులు రాకేష్ గైక్వార్డ్ అన్నారు.అందరికీ న్యాయం జరిగేలా పోరాటం చేసేందుకు కమిటీ దోహదపడుతుందని రిటైర్డ్ జడ్జి, ఆర్మీ మాజీ మేజర్, ప్రొఫెసర్లు, లాయర్లు, సామాజికవేత్తలు జర్నలిస్టుతో కమిటీ వేయడం, పేదలకు న్యాయం చేసేందుకు ఇదే సరైన సమయం అని వెలుగుమట్లలో ప్రభుత్వం ఎంత కరకశంగా వ్యవహరించిందో అక్కడకు వెళ్తే అర్థమవుతుందని, పేదల ఇండ్లను కొల్లగొట్టడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు వరుసలో నిలబడదని, పేదలకు న్యాయం జరిగే వరకూ కవితక్క ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ అన్నారు. తెలంగాణ జాగృతి నాయకులు కఠినమైన ఆస్థానా,శ్రీకర్ శర్మ, రాజు, కుమార్, ఓంకార్ స్వామి, నిలయ్ భూషణ్ రాయ్ ఆస్థానా,నితిన్, నవీన్, రూప్ సింగ్,సచిన్, శశి,పల్లవి,ముఖేష్ రాహుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# పాలకుల చిన్న చూపుతో పడకేసిన ప్రజా ఆరోగ్యం

**● ప్రజలకు వైద్యం అందించని ప్రభుత్వ ఆసుపత్రి:నీల అయిలయ్య**

**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 17:** 1970 సంవత్సరం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గా ఆవిర్భావశీ చెందిన రామన్న పేట ప్రభుత్వ ఆసుపత్రి దినదిన అభివృద్ధి చెందుతుందని ఆశ పడ్డ ప్రజలకు **అరచేతిలో వైకుంఠశీ చూపారు పాలకులు.** చుట్టూ సుమారు 150గ్రామాల ప్రజలకు వైద్యం అందిచాల్సిన బాధ్యత ఉన్న ఆసుపత్రిని పట్టించుకోవడంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారనడానికి ఎలాంటి సందేహం అవసరం లేదు. రామన్నపేట పాత తాలూకా అయిన మోత్కూర్,వలిగొండ,చిట్యాల,ఆత్మకూరు, గుండాల,చౌటుప్పల్ ప్రాంతాలకు ఒకప్పుడు నాణ్యమైన వైద్యసేవలు అందించిన రామన్నపేట కమ్యూనిటీ వైద్యశాల నేడు మాత్రం దినావస్థలో ఉన్నది. స్వార్ధపాలకుల నిర్లక్ష్యనికి నిలువుటద్దంగా మారింది. **ప్రస్తుతపరిస్థితి** 30పడకల ఆసుపత్రిగా వైద్య సేవలు అందిస్తూ ప్రథమ చికిత్స,పోస్టుమార్టం కేంద్రం గా మాత్రమే మిగిలింది. 100పడకలు ఆసుపత్రి చేస్తామన్న పాలకులు 50 పడకల శిలాలకం పెట్టి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేశారు తప్ప అభివృద్ధి చేసింది శూన్యం. 20సంవత్సరల కాలంలో అనేక అబద్దాల ప్రకటన చేశారే తప్ప నిధులు తెచ్చింది లేదు. రాజకీయ అవసరాల కోసం ప్రకటనలు చేసి చేతులు దులుపుకున్నారు.కడుపు నొచ్చిన, కండ్లు తిరిగనా,పాము కరిచినా, రోడ్డు ప్రమాదం జరిగినా,జ్వరం వచ్చిన కన్న తల్లి లాంటి ఆసుపత్రికి వస్తే సవతి తల్లి లాగా బయటికి పంపడం అనవయితీగా మారింది తప్ప వైద్యం అందించే సాహసం ఏనాడూ చేయలేదు. ఒకప్పుడు రోజుకి 15 సహజ కాన్పులు చేసే ఆసుపత్రి నేడు 2నుండి3కూడా చేసే పరిస్థితి లేదు. గర్భిణీలు వస్తే కాసుల కోసం ప్రయివేట్ కి పంపడం అనవాయితీగ మారింది. మన డాక్టర్స్కి. కేవలం ప్రాథమిక వైద్యం చచ్చిన శవాలకు పోస్ట్ మార్టం కు పరిమితం చేసి సహజ కాన్పులు కాస్త కోత కాన్పులు గా మార్చారు. ఇలాంటి దూర్భర స్థితి కి చేర్చారు. **శిదిలావస్థలో భవనం -అస్థవ్యస్తంగా మరుగుదొడ్లు, డ్రైనేజీ** ప్రజల ఆరోగ్యం కోసం వైద్యం అందుబాటులోకి తీసుకరావడం కోసం 1970 మరియు 1991లో రెండు సార్లు భవనాలు నిర్మాణం చేశారు. కాని నేడు ఆసుపత్రి మొత్తం పూర్తిగా శిదిలావస్థకు చేరి పెచ్చులుడుతూ ఎప్పుడు కులుతుందో అన్న భయం నిరంతరం రోగులు,డాక్టర్స్,వైద్య సిబ్బంది అరచేతిలో ప్రాణాలు పట్టుకొని కాలం వెళ్ళాదిస్తున్నారు. వర్షం కాలం లో చినుకు పడితే స్లాబ్ లికేజిలతో చిత్తడి చిత్తడి మరియు ఆసుపత్రి ముందు ఉన్న ప్రధాన రోడ్డు ఎత్తు పెంచడం తో నీటి నిల్వతో చెరువులు తలపిస్తుంది. హాస్పిటల్ గోడలపై చెట్లు మొలిచి మహా వృక్షాలుగా మారుతున్నాయి.ముందు భాగం ఆసుపత్రి మరుగుదొడ్లు, డ్రైనేజీ మొత్తం దుర్గంధంతో కంపుకొడుతుంది. దోమలు,ఈగలకు కేరఫ్ అడ్రస్ గా మారింది. మన దవాఖాన పాత రోగం కోసం వస్తే కొత్త రోగాలు అంటుకుంటున్నాయి. **అందుబాటులో లేని ఆధునిక వైద్య పరికరాలు** మన ఆసుపత్రిలో నిరంతరం వచ్చే రోగులకు పరీక్షలు నిర్వహించడం కోసం అవసర అయిన డిజిటల్ స్కానింగ్,ఎక్సరే, టుడిఈకో, ఆధునిక పరికరాలు లేకపోవడం మూత్ర, తెముడ, రక్త పరీక్షలు ఒక రోజు చేస్తే మరునాడు రిపోర్ట్ ఇవ్వడం అప్పటికే అవస్థలుపడుతున్నారు. ప్రజలు కరెంట్ పోతే జనరేటర్ సౌకర్యం లేదు. ఫ్యాన్లు, లైట్లు నిరంతరం ప్రశ్నర్థకం ఆందోళన పోరాటం చేస్తే తాత్కాలిక మరమ్మతులు చేసి చేసి చేతులు దులుపు కోవడం పరిపాటిగా మారింది. **నిర్లక్ష్యం లో వైద్య సిబ్బంది**ప్రస్తుతం 24 మంది డాక్టర్స్ ఉండాల్సిన హాస్పిటల్ లో కేవలం 4 గురితో కాలం వెళ్ళాదిస్తున్నారు. చిన్న పిల్లల డాక్టర్,గైనకాలజస్టు, మత్తు డాక్టర్,గుండె డాక్టర్ ఇలా అనేక రకాల డాక్టర్స్ అవసరం ఉన్న అరకొర వైద్యులతో దవాఖానను నడిపిస్తున్న దుస్థితి. ప్రమాదం జరిగి రోగం వచ్చి ఆసుపత్రి కి వస్తే ఆటోలో మంది ఐతేనే పోయినట్టు ఇద్దరు ముగ్గురు రొగులు అయితేనే రూములోనుండి వస్తారు.వైద్యులు,నర్సుల కొరకు గంటల కొద్దిగా నిరీక్షణ తప్పదు ఎవరైనా అడిగితే మాదగ్గర వైద్యం లేదు అని రుస రుస ఆడటం మనం నిత్యం ఎదురకొంటున్న సందర్భంలు అనేకం.రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలయ్యి వస్తే సానిటేషన్ సిబ్బంది ప్రథమ చికిత్స చేస్తున్నారు. వైద్యులు అందుబాటులో ఉండరు.విధులకు హాజరుకాకున్నా హాజరు వేసుకొని జీతాలు తీసుకుంటున్న చిత్రం ఇటీవల జిల్లా కలెక్టర్ తనిఖీలో తేలింది.**ప్రకటనలతో కాలం వేలాదిస్తున్న పాలకులు** 60సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న పాలకులు సందర్భం వచ్చినప్పుడల్లా ప్రజలు ఆందోళన చేసినప్పుడు ప్రకటనలతో కాలం వెళ్ళాదిస్తూ కేవలం హామీలు ఇస్తూన్నారు కాని వాటిని నెరవేర్చటంలో విఫలం చెందుతున్నారు.ఘనమెంతో ఘనకీర్తి కలిగిన పాత తాలూకా,నియోజకవర్గం కేంద్రం ఉన్న రామన్నపేటను నిర్లక్ష్యం చేస్తూ ఏడనకాల వచ్చిన నకిరేకల్,చౌటుప్పల్ లో 100పడకల ఆసుపత్రులు మంజూరు చేసిన పాలకులు రామన్నపేట ఎందుకు చేయరు?. ఎన్నికలు వచ్చాయంటే ప్రకటన శిలపలకాలు వేయడంలో మాత్రం పోటీ పడుతు ప్రజలను రాజకీయ చదరంగంలో ఆసుపత్రిని పావుగా వాడుకుంటున్నారు పాలకులు. **నిరంతరం ఉద్యమాలు- దశలవారి పోరాటలు** ప్రజలకు సరైన వైద్యం అందించాలని రోగులు వైద్యం కోసం వచ్చినప్పుడు నాణ్యమైన వైద్యం అందనపుడు రోగుల పక్షనా నిలపడి పోరాడి అనేక దశలుగా ఆందోళన చేస్తున్నది సిపిఎం.దవాఖానలో మౌళిక సదుపాయల కల్పనకై నిరంతరం ఉద్యమం చేస్తూ,అరకొర వసతులు ఉన్న సందర్భంలో సరైన వసతులు కల్పించి వైద్యం






అందిచాలని సంతకాలసేకరణ,ధర్నాలు,రాస్తారోకోలు చేసింది అనేక సందర్భలలో మండలనికి వచ్చిన కలెక్టర్, వైద్య అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇస్తూ సమస్య తీవ్రత గుర్తు చేసింది సిపిఎం. 30 పడకలు ఉన్న దవాఖానను 100 పడకల దవాఖానగా మార్చాలని నాటి నుండి నేటికీ పోరాటం చేస్తుంది సిపిఎం. అయినా పాలకులు స్పందించక పోవడంతో ఆసుపత్రి రక్షణనే మా ధ్యేయం అంటూ కదిలిన సిపిఎం మండల నాయకత్వం. పోరాడితే పోయేది ఏమి లేదు ప్రజసమస్యల పరిష్కారం తప్ప అని నమ్మిన సిపిఎం నాయకులు పాలకుల నుండి స్పష్టమైన ప్రకటన వచ్చే వరకు రామన్నపేట ఏరియా ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా మార్చుటకు అవసరం అయిన 40 కోట్లు రూ. విడుదల చేసేవరకు 8మంది సిపిఎం నాయకులు నిరవధిక నిరాహార దీక్ష కు కూర్చోవడం ఆశ మాసి విషయం కాదు. ఈ దీక్షలతో ప్రభుత్వయంత్రాంగం స్పందించాలి. 40కోట్లు మంజూరి చేయాలి ఇందుకోసం జరుగుతున్న ఈ ప్రజా వైద్య పోరాటనికి మండలంలోని అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలి. అన్ని రాజకీయ పక్షాలు కదలాలి. ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యలను పణంగా పెట్టి పోరాడుతున్న ఎర్రన్నలు విజయం సాధించాలి. ప్రజా పోరాటం సమస్యల పరిష్కారనికి సారధి, వారధి కావాలి. ఇందుకు మనం సంఘీభావంతోపాటు పోరాటంలో సాగిపోవాలి.



---

# మరోమారు భగ్గుమన్న పసిడి ధర

**● సగటున పది గ్రాములపై 1200 పెరుగుదల**



**న్యూఢిల్లీ,మార్చి17:** గత కొంతకాలంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు మంగళవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.1200ల మేర పెరిగింది. వెండి ధర కూడా సగటున రూ.5 వేల మేర ఎగబాకింది. ధరలు దిగివచ్చినప్పుడు వందల్లో దిగుతూ..పెరిగితే వేలల్లో పెరగడం గమనార్హం. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,58,620లకు ఎగబాకింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే రూ.1200ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.1100ల మేర పెరిగి రూ.1,45,400కు చేరుకుంది. నగరంలో వెండి ధర రూ.4 వేల మేర పెరిగింది. కిలో వెండి ప్రస్తుతం రూ.2.8 లక్షలు పలుకుతోంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,820గా ఉంది. ఢిల్లీలో రూ.1,58,770 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,58,620గా ఉంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,46,500గా, ఢిల్లీలో రూ.1,45,550గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో రూ.1,45,400గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.2.8 లక్షలకు చేరుకోగా ఇతర ప్రధాన నగరాల్లో రూ.2.75 లక్షల వద్ద కొనసాగుతోంది.

# విజయలక్ష్మి హాస్పిటల్ తనిఖీ




**● షోకాస్ నోటీసులు జారీ ● జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 17:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని విజయ లక్ష్మి హాస్పిటల్‌ను (డాక్టర్ పి కిరణ్ కుమార్) జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఆసుపత్రిసంబంధితవైద్యుడిపైవచ్చినఆరోపణలనేపథ్యం లో విచారణ నిమిత్తంఈతనిఖీచేపట్టారు.అయితే, తనిఖీకి వెళ్లిన సమయంలో ఆసుపత్రి మూసివేసి ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా అక్కడ సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందించినట్లుజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారితెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం, నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం అస్సలు సహించబడదని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆసుపత్రి యాజమాన్యం మరియు సిబ్బందిపై ఉందని తెలిపారు.ఈ సంఘటనపై పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి, తదుపరి చర్యలు తీసుకోబడతాయని ఒక ప్రకటనలో తెలిపారు.



# ధరలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, సామ్రాజ్యవాదం

మొత్తానికి ఈ వారంలో ముడి చమురు అంతర్జాతీయ ధర బ్యారెల్‌కు వంద డాలర్ల హద్దు దాటేసింది. 110 డాలర్లకు చేరింది కూడా. ఇరాన్ మీద సామ్రాజ్యవాదుల దాడి ప్రారంభం అవడానికి ముందు వరకూ ముడిచమురు ధర బ్యారెల్‌కు 69 డాలర్లుగా ఉండేది. అందుచేత కేవలం ఒక్క వారంలో అమాంతం ఇంతలా పెరిగిపోవడం చాలా తీవ్రమైన విషయం. హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వలన వాస్తవంగా ఏర్పడిన చమురు సరఫరా కొరత వలన పెరిగిన ధర కన్నా, చమురు కొరత ఏర్పడబోతోందన్న ముందస్తు అంచనాల వలన పెరిగిన ధర ఎక్కువ. 1973 నాటి పెరుగుదలకు ఇది పూర్తిగా భిన్నం. అప్పుడు ధర పెరుగుదలకు చమురు కొరత కారణం కాదు. చమురు ఉత్పత్తి దేశాలు ముడి చమురు ధరను పలు రెట్లు పెంచివేయడం కారణం. 2008లో, 2022లో కూడా చమురు ధరలు పెరిగాయి. కాని వాటికన్నా కూడా ప్రస్తుత పెరుగుదల విభిన్నమైనది.2008లో గాని, 2022లో గాని చమురు ధరలు పెరగడం స్వల్పకాలిక స్వభావం కలిగినవి. 2008లో చైనా నుండి చమురుకు డిమాండ్ పెరిగింది. నైజీరియా నుండి, పశ్చిమాసియా నుండి చమురు సరఫరాలకు అంతరాయం ఏర్పడింది. ఈ రెండు కారణాలూ స్వల్పకాలికమైనవే. అందుకే ఆ పెరుగుదల నిలవలేదు. అదేవిధంగా 2022లో కూడా జరిగింది. అప్పుడు ఉక్రెయిన్ యుద్ధం సాకుతో రష్యాపై అమెరికా ఆంక్షలు విధించింది. కాని రష్యా ఆ ఆంక్షలను బేఖాతర్ చేసి తన చమురు సరఫరాలో ఎక్కువ భాగాన్ని కొనసాగించింది. దానికి తోడు అమెరికా నుండి కూడా ముడి చమురు యూరపు దేశాలకు సరఫరా అయింది. అయితే దాని ధర ఎక్కువ. ఏమైనా, ఆ పెరుగుదల కూడా ఎక్కువ కాలం కొనసాగలేదు.ఇప్పుడు ధర పెరగడానికి కారణం అమెరికా–ఇజ్రాయిల్ తన మీద సాగిస్తున్న దాడికి ఇరాన్ నుంచి వచ్చిన ప్రతిస్పందన. ఈ యుద్ధం కొనసాగినంత కాలమూ పెరిగిన చమురు ధర కూడా అలానే కొనసాగుతుంది. ఈ యుద్ధం ముగిసేది ఎప్పుడో కనుచూపు మేరలో కానరావడం లేదు. హార్ముజ్ జలసంధి ద్వారా ఒక్క ఇరాన్ సరఫరాలే కాదు, అనేక దేశాల నుండి సరఫరాలు రవాణా అవుతాయి. వాటన్నింటి మొత్తం కలిపితే రష్యా నుండి సరఫరా అయ్యే ముడి




చమురు కన్నా రెట్టింపు ఉంటుంది. ఇటువంటి సమయంలో చమురు ధరల విషయంలో స్పెక్యులేషన్‌ను చల్లార్చేబదులు, డొనాల్డ్ ట్రంప్ ఆ సమస్యను కొట్టిపారేశాడు.

# సత్తా చాటేందుకు సన్ రైజర్స్ సిద్ధం..



వేదిక ఏదైనా సరే... ఓపెనర్లు బరిలోకి దిగితే చాలు... బౌండరీల మోత... సిక్సర్ల వర్షం... అమాంతంగా స్కోరు బోర్డు పరుగులు పెడుతుంది. ఎవరికీ సాధ్యకాని రికార్డుల్ని తిరగరాసే సన్ రైజర్స్ హైదరాబాద్... తాజా సీజన్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపించేందుకు జట్టును కూడగట్టుకుంది. తిరుగులేని విజయాలతో ప్రత్యర్థి జట్లపై సత్తా చాటబోతోంది.టీ20 వరల్డ్ కప్ పోటీల్లో భీకర బ్యాటింగ్ శైలితో ఆకట్టుకున్న ఇషాన్ కిషన్, వైబ్రేటింగ్ బ్యాటింగ్ కి మారుపేరుగా నిలిచిన అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలితో క్రికెట్ స్టేడియాలను షేక్ చేయాలని ఎదురుచూస్తున్నారు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచి చివరిదాకా ఒకటే పంథాతో అత్యధిక పరుగులు రాబట్టాలనే ఆలోచనతో బ్యాట్స్ మెన్లు మానసిక సంసిద్ధతతో బరిలో దిగి సత్తా చాటాలని ఎదురుచూస్తున్నారు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ ప్యాట్ కమిన్స్ సారథ్యంలో సన్ రైజర్స్ జట్టు సత్తా చాటేందుకు సిద్ధమైంది. డెక్కన్ ఛార్జస్ హైదరాబాద్ గా ఉన్న ఐపీఎల్ టీమ్ కాలక్రమంలో సన్ రైజర్స్ హైదరాబాద్ గా పేరు మార్చుకుంది. 18 సీజన్లలోనూ... అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిన సన్ రైజర్స్... ప్రతిభావంతమైన జట్టుగా ఎదిగింది. డేవిడ్ వార్నర్ కెప్టెన్సీలో ప్రత్యర్థి జట్లపై మెరుగైన ప్రదర్శన చేసి.. ఐపీఎల్ 2016 సీజన్ ట్రోఫీని చేజిక్కించుకుంది. 2018, 2024 సీజన్లలో ఫైనల్ చేరుకుని పరాజయాన్ని చవిచూసింది. సన్ రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెన్ను గాయంతో ఉన్నాడు. దీంతో కమిన్స్ టి20 ప్రపంచకప్‌కు దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ఆరంభమయ్యేలోపు అతడు పూర్తిగా కోలుకునే అవకాశాలున్నాయి. లేకుంటే కమిన్స్ స్థానంలో కొత్త సారథి సన్ రైజర్స్ హైదరాబాద్‌ను లీడ్ చేసే అవకాశం ఉంది. కెప్టెన్సీ రేసులో ముగ్గురు ప్లేయర్ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్‌లు కెప్టెన్సీ రేసులో ఉన్నారు. ప్యాట్ కమిన్స్ గాయం కారణంగా ఐపీఎల్ 2026కు దూరమైతే.. ఈ ముగ్గురిలో ఒకరు కెప్టెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇషాన్ కిషన్‌కు సారథ్య బాధ్యతలు అప్పజెప్పే అవకాశం ఉందని తెలుస్తోంది. గతేడాది ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ ట్రోఫీ సాధించాడు. 2016లో జరిగిన అండర్ 19 ప్రపంచకప్‌లో టీమిండియా కెప్టెన్‌గా ఉన్నాడు. అప్పుడు భారత జట్టును విశ్వవిజేతగా నిలిపాడు.

# హాట్ ఫేవరేట్‌గా బరిలో బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో రాయల్ ఛాలెంజర్స్ టీమ్ ప్రత్యేకతను సంతరించుకుంది. క్రీజులో దిగడమే ఆలస్యం పరుగుల వరద పారించాలనే లక్ష్యంతో ఆడే బ్యాట్స్ మెన్లున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్ లోనూ అత్యుత్తమంగా రాణించాలని ఆటగాళ్లు ఉవ్విళ్లూరు తున్నారు. ఆల్ రౌండర్లతో ఆటగాళ్లు కూర్పు... జట్టు జవసత్వాలు కూడగట్టుకుని ఈ సీజన్లో రెట్టింపు ఉత్సాహంతో సత్తాచాటేందుకు సిద్ధమైంది. గత సీజన్లోనే ఆర్సీబీ సారథ్యం బాధ్యతలు విరాట్ కోహ్లీ నుంచి రజత్ పాటిదర్ అందుకున్నారు. సీనియర్ ఆటగాళ్ల సమన్వయంతో జట్టును సమర్థవంతంగా నడిపించిన పాటిదర్, ట్రోఫీ సాధన కలను సాకారం చేశాడు. గత సీజన్లో ఛాంపియన్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో ఒక్కొక్కరిది ఒక్కో పాత్ర పోషించారు. అందరూ అద్భుతంగా ఆటడంతో 18ఏళ్లనాటి నిరీక్షణ ఫలించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటిదాకా 18 సీజన్లలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ చేసి నాలుగుసార్లు ఫైనల్ కు చేరుకుంది. మూడుసార్లు రన్నర్ గా నిలిచింది. 2025 సీజన్ లో ఛాంపియన్ గా నిలిచింది. ఆర్సీబీ ట్రోఫీని తొలిసారిగా ముద్దాడింది. అదే ఉత్సాహంతో ఈ సీజన్లోనూ అత్యుత్తమ ప్రదర్శనతో వరుసగా రెండోసారి ట్రోఫీకోసం డిపెడింగ్ ఛాంపియన్ గా సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. ఐపీఎల్ లో ఆర్సీబీ విలక్షణమైన జట్టుగా అవతరించింది. సరికొత్త సీజన్ లో అద్భుతమైన ఆటగాళ్లతో జట్టు సిద్ధమైంది. డిపెండింగ్ ఛాంపియన్ గా ప్రత్యర్థి జట్లతో తలపడి భారీ స్కోర్లు నమోదు చేయాలనే సంకల్పంతో ఉంది. కెప్టెన్ రజత్ పాటిదర్ తనదైన శైలితో ఆటతీరును ప్రదర్శించబోతున్నాడు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సీనియర్ ఆటగాళ్ల సూచనలు, సలహాలు తీసుకుని వ్యూహాత్మకంగా జట్టును ముందుకు నడిపించాలనే తపనతో ఉన్నారు. ఐపీఎల్ మ్యాచ్ లు ఇప్పటిదాకా జరిగిన మ్యాచులు వేరు... ఇపుడు కొత్త ఆటగాళ్లతో బరిలో దిగి ప్రత్యర్థి జట్టును ఆటకట్టించడమే ధ్యేయంగా ఆటగాళ్లు సన్నాహాలు చేస్తున్నారు. ఐపీఎల్ లో ఒక ఆటగాడు.. ఒకే ఫ్రాంఛైజీలో సుధీర్ఘ కాలం కొనసాగడంలో రన్ మెషీన్ విరాట్ కోహ్లీకే సాధ్యమైంది. ఐపీఎల్ 18 సీజన్లలో అత్యుత్తమ బ్యాటింగ్ ప్రదర్శనతో ఆల్ టైమ్ రికార్డు విరాట్ కోహ్లీ పేరుతోనే కొనసాగుతోంది. 18 సీజన్లలో 267 మ్యాచులను ఆడిన విరాట్ కోహ్లీ 8661 పరుగుల రికార్డు సొంతం చేసుకున్నాడు. అలాగే అన్ని సీజన్లలో కలిపి విరాట్ కోహ్లీ 771 బౌండరీలను చేశారు. 291 సిక్సర్లు కొట్టారు. ఐపీఎల్ కెరీర్ లో విరాట్ కోహ్లీ 8 సెంచరీలు, 63 అర్ ధశతకాలను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రతి సీజన్లోనూ విరాట్ కోహ్లీ అత్యధిక స్కోరు సాధించడంలో వెనుకాడలేదు. ఈ సీజన్ లోనూ... బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నారు. మరోసారి ఆర్సీబీకి ట్రోఫీని అందివ్వాలనే ఉద్దేశంతో విరాట్ విశేష కృషి చేస్తున్నారు. చాలా సందర్భాల్లో విరాట్ కోహ్లీ సాధించిన పరుగులే.. ప్రత్యర్థి జట్టుపై విజయం సాధించేలా చేసింది. అత్యధిక పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లీ ఆటతీరు మారిపోతుంది. క్రీజులో నిలబడి... బంతులకు, సాధించాల్సిన స్కోరు అంతరం పెరిగినపుడు కోహ్లీ విశ్వరూపం చూపిస్తారు. ఈ సీజన్లోనూ అత్యధిక పరుగుల సాధనలో సత్తా చాటాలని కోహ్లీ ప్రయత్నిస్తున్నారు. ఆటలోకి అడుగుపెట్టినప్పటినుంచి స్కోరు బోర్డును పరుగులు పెట్టించే ఆటగాళ్లు ఆర్సీబీ సొంతమైంది.



# బుమ్రా ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ టీ20 ప్లేయర్

**• సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్**

టీ20 క్రికెట్ చరిత్రలో ఆల్‌టైమ్ అత్యుత్తమ ఆటగాడు ఎవరనే చర్చకు సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఆసక్తికర సమాధానమిచ్చాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ టీ20 ప్లేయర్ అని తెలిపాడు. కొత్త బంతి అయినా.. పాత బంతి అయినా చివరకు సూపర్ ఓవర్ అయినా.. బుమ్రా చేతికి బంతి ఇస్తే మ్యాచ్‌ను గెలిపిస్తాడని వివరణ ఇచ్చాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా వికెట్లు తీయగల సామర్థ్యం అతనికి ఉందని కొనియాడాడు. అయితే తనకు బౌలింగ్ చేయనంత వరకే బుమ్రా గ్రేటెస్ట్ బౌలర్ అని చమత్కరించాడు. తనతో పాటు విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్ వంటి దిగ్గజ బ్యాటర్ల పేర్లు చెప్పకుండా.. డివిలియర్స్ ఒక బౌలర్‌ను ఎంచుకోవడం విశేషం. 2013 మార్చిలో టీ20ల్లోకి అరంగేట్రం చేసిన బుమ్రా.. 270 మ్యాచ్‌లు ఆడి 345 వికెట్లు తీసాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున 95 మ్యాచ్‌ల్లో 121 తీసాడు. టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరఫున 145 మ్యాచ్‌ల్లో 183 వికెట్లు తీసాడు. ముంబై తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. మరోవైపు పాకిస్థాన్ మాజీ పేసర్ ఆకిబ్ జావేద్..జస్‌ప్రీత్ బుమ్రాపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. బుమ్రా విలక్షణమైన బౌలింగ్ యాక్షన్‌తోనే బ్యాటర్లకు లయ దొరకదని చెప్పిన ఆకిబ్ జావేద్.. అతన్ని మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్‌తో పోల్చాడు. 'ఫాస్ట్ బౌలింగ్‌లో బుమ్రా ఒక ఉస్మాన్ తారిఖ్ లాంటివాడు'అని అభివర్ణించాడు. అయితే ఈ పోలికపై భారత క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ప్రపంచ స్థాయి పేసర్‌ను ఒక సాధారణ స్పిన్నర్‌తో పోల్చడమేంటని నెటిజన్లు మండిపడుతున్నారు.

# కేకేఆర్ ఫ్రాంఛైజీతో నాది విడదీయని బంధం

**• టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్**



కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) ఫ్రాంఛైజీతో తనది విడదీయని బంధమని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. కేకేఆర్‌తో తనకు అదృష్టమని, కెప్టెన్‌గా, కోచ్‌గా తనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టిందన్నాడు. అసలు తాను టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ప్రధాన కారణం కేకేఆర్ అని గంభీర్ స్పష్టం చేశాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ విజేతగా నిలవడంలో హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ కీలక పాత్ర పోషించాడు. టీమ్ సెలెక్షన్ నుంచి మైదానంలో అమలు చేసే వ్యూహాల వరకు అన్నీ తానై నడిపించాడు. దాంతో ఆటగాడిగా.. కోచ్‌గా టీ20 ప్రపంచకప్ గెలిచిన ఘనతను అందుకున్నాడు. అంతేకాకుండా భారత జట్టుకు రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన ఏకైక కోచ్‌గా గంభీర్ చరిత్రకెక్కాడు.తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంలో కేకేఆర్ ఫ్రాంచైజీది కీలక పాత్ర అని గంభీర్ తెలిపాడు.' 7-8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత నేను కోల్‌కతా జట్టు మెంటార్‌గా బాధ్యతలు చేపట్టాను. ఆ సీజన్‌లో కేకేఆర్ మెరుగైన ప్రదర్శన చేసి విజేతగా నిలవడంతో అప్పటి బీసీసీఐ సెక్రటరీ జై షా టీమిండియా హెడ్ కోచ్ పదవిని ఆఫర్ చేశాడు. అయితే గతంలో నాకు హెడ్ కోచ్‌గా పనిచేసిన అనుభవం లేదు. దాంతో మొదట్లో సంకోచించాను. మెంటార్‌గా ఉండటానికి, హెడ్ కోచ్‌గా ఉండటానికి చాలా తేడా ఉంటుంది. అయినప్పటికీ భారత క్రికెట్‌పై నాకు ఉన్న అనుబంధం కారణంగా ఈ సవాల్‌ను స్వీకరించేందుకు అంగీకరించాను. ఐపీఎల్ 2024 సీజన్‌లో నేను కేకేఆర్ మెంటార్‌గా బాధ్యతలు చేపట్టకపోయినా.. ఆ జట్టు టైటిల్ గెలవకపోయినా ఈ రోజు నేను టీమిండియా హెడ్ కోచ్‌గా ఉండేవాడిని కాదు. నా ఎదుగుదలకు కోల్‌కతానే ఒక ప్రధాన కారణం. కెప్టెన్‌గా.. ఇప్పుడు కోచ్‌గా కూడా కోల్‌కతా నాకు ఎప్పుడూ అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఆ జట్టుతో.. ఆ నగరంతో నాకు ఒక ప్రత్యేకమైన బంధం ఉంది.

# సంజూ శాంసన్ కేరళకు గర్వకారణం: సీఎం పినరయి విజయన్





**హైదరాబాద్:** టీ20 వరల్డ్ కప్ హీరో సంజూ శాంసన్ కేరళ సీఎం పినరయి విజయన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో సీఎం అధికార నివాసానికి సంజును ఆహ్వానించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. మోగా టోర్నీలో కీలక సమయంలో అద్భుత ఆటతీరుతో టీమిండియాకు కప్ అందించడంలో ముందున్నందుకు సంతోషంగా ఉందని, కేరళకు గర్వకారణమని కొనియాడారు. తన ఆటతో కేరళ క్రికెట్ ఆటగాళ్లకు ఆదర్శనీయంగా నిలిచారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ తరహా ప్రదర్శనతో భవిష్యత్‌లో మరిన్ని విజయాలు అందించాలని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.సంజు.. వెస్టిండీస్‌పై నాకౌట్ మ్యాచ్‌లో 89, సెమీ-ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 89, న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో మరో 89 పరుగులు చేశాడు. మార్చి 8న న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో ఓడించి ›20 ప్రపంచ కప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది టీమిండియా. ఈ విజయంతో భారత్ సొంతగడ్డపై ›20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న మొదటి జట్టుగా, 2024లో విజయం సాధించిన తర్వాత వరుసగా టైటిల్స్‌ను గెలుచుకున్న మొదటి జట్టుగా మరియు మూడుసార్లు (2007, 2024, మరియు 2026) ట్రోఫీని అందుకున్న మొదటి జట్టుగా భారత్ నిలిచింది.సంజూ శాంసన్ టోర్నమెంట్‌లో ఐదు ఇన్నింగ్స్‌లలో 80.25 సగటుతో, 199.37 స్ట్రైక్ రేట్‌తో 27 ఫోర్లు, 24 సిక్స్‌లతో 321 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు.

# ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా

## శరవేగంగా సాగుతున్న షూటింగ్



ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

------------

# చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా

## ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్



ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు. ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాఁ..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్ని ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.

# బాలీవుడ్ అశ్లీలతపై కఠిన నియంత్రణ ఉండాల్సిందే



బాలీవుడ్ తన స్థాయిని దిగజార్చుకుంటూ, ప్రేక్షకులను ఆకర్షించడం కోసం అన్ని హద్దులను దాటేస్తోందని స్టార్ హీరోయిన్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శించారు. చౌకబారు ట్రిక్కులతో అశ్లీలతను ప్రోత్సహిస్తున్న సినీ పరిశ్రమ తీరును దేశమంతా ఛీకొడుతున్నా, వారికి ఏమాత్రం సిగ్గు ఉన్నట్లు అనిపించడం లేదని ఆమె మండిపడ్డారు. ఇలాంటి అభ్యంతరకర ప్రదర్శనలకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం బాలీవుడ్‌పై కచ్చితంగా కఠినమైన నియంత్రణ విధించాలని, అప్పుడే ఈ అశ్లీలతకు ఎండ్ కార్డ్ పడుతుందని కంగనా గట్టిగా నొక్కి చెప్పారు.

అసలు ఈ వివాదం 'కేడీ.. ది డెవిల్' అనే కన్నడ చిత్రం కోసం రూపొందించిన హిందీ పాటతో మొదలైంది. ఈ పాటలోని సాహిత్యం పచ్చిగా, డబుల్ మీనింగ్ డైలాగులతో ఉందంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నారు. కేవలం సాధారణ ప్రజలే కాకుండా, ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ కూడా కమర్షియల్ సాంగ్ రైటింగ్ ఇంతగా దిగజారిపోవడం బాధాకరమంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో నోరా ఫతేహి నటించిన ఈ పాటను ఇప్పటికే యూట్యూబ్ నుంచి తొలగించారు. అంతేకాకుండా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని చిత్ర బృందానికి నోటీసులు జారీ చేయడం గమనార్హం.

# విడుదలకు ముందే ఓవర్సీస్‌లో ఉస్తాద్ వసూళ్ల మోత



పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదలకు కేవలం రెండు రోజులే మిగిలి ఉంది. సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని అంటుతుండగా, విడుదలకు ముందు వస్తున్న అప్‌డేట్లు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోలకు ఇంకా సమయం ఉండగానే, అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఏకంగా 250ఖ డాలర్ల (సుమారు రూ. 2.31 కోట్లు) మార్క్‌ను దాటేసింది. ఈ ట్రెండ్ చూస్తుంటే ప్రీమియర్లతోనే భారీ వసూళ్లు ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

మరోవైపు దర్శకుడు హరీశ్ శంకర్ సినిమా ఫైనల్ అవుట్‌పుట్‌పై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ... "సినిమా ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా సంతోషంగా ఉంది. అభిమానులకు కావాల్సిన మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ కచ్చితంగా లభిస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన మాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాలో పవన్ మాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, కీలక పాత్రల్లో పార్థిబన్, గౌతమి, రావు రమేశ్ వంటి ప్రముఖ నటులు నటిస్తున్నారు. సినిమాకు సంగీతం మరో ప్రధాన బలంగా నిలుస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. దీనికి తోడు నేపథ్య సంగీతాన్ని స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ అందించడం విశేషం. ఆయన అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళ్తుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతోంది. అలాగే, సాధారణ ప్రేక్షకులకు కూడా అందుబాటులో ఉండేలా టికెట్ ధరలను నిర్ణయించడం సినిమాకు కలిసొచ్చే అంశంగా మారింది. ఈ నిర్ణయం వల్ల ఓపెనింగ్స్ మరింత భారీగా ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న క్రేజ్, అడ్వాన్స్ బుకింగ్స్ జోరు చూస్తుంటే 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.

# వ్యక్తిగత జీవితాలపై కెమెరాల కన్ను

## ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యం

## విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ



విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.



# పవన్ కోసం కథ కూడా వినలేదు.. పదేళ్ల నా కల నెరవేరింది: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలిసి నటించాలన్న తన చిరకాల స్వప్నం 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో నెరవేరిందని ప్రముఖ నటి రాశీ ఖన్నా అన్నారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ దశాబ్ద కాలంగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆమె, ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పలు ఆసక్తికర విశేషాలను మీడియాతో పంచుకున్నారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. "నా తొలి చిత్రం చేస్తున్నప్పటి నుంచే పవన్ కల్యాణ్ గారి స్టార్‌డమ్, పవనిజం గురించి ఎంతో విన్నాను. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని అప్పటినుంచే అనుకున్నాను. అందుకే హరీశ్ శంకర్ గారు ఈ అవకాశం ఇవ్వగానే, కథ కూడా వినకుండానే వెంటనే ఓకే చెప్పేశాను" అని రాశీ ఖన్నా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్‌తో పనిచేయాలనే కోరికతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తాను ఎంతో కష్టపడ్డానని రాశీ తెలిపారు. పవన్ కల్యాణ్ గారి బిజీ షెడ్యూల్స్ కారణంగా తన డేట్స్‌ను సర్దుబాటు చేసుకున్నానని, కొన్నిసార్లు పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటల పాటు కూడా పనిచేశానని గుర్తుచేసుకున్నారు. ఈ చిత్రంలో తాను 'శ్లోక' అనే ఆధునిక యువతి పాత్రలో కనిపిస్తానని, తనపై చిత్రీకరించిన ఒక మాస్ పాట అభిమానులను ఉర్రూతలూగిస్తుందని ఆమె వివరించారు. 'గబ్బర్ సింగ్' తరహాలోనే 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా, అదే సమయంలో మంచి కుటుంబ కథాంశంతో అలరిస్తుందని రాశీ ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాతో ప్రేక్షకులు మళ్లీ 'వింటేజ్ పవన్ కల్యాణ్'ను తెరపై చూస్తారని ఆమె అన్నారు. శ్రీలీల మరో కథానాయికగా నటించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. 2014లో 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన రాశీ ఖన్నా, తొలి చిత్రంతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత 'బెంగాల్ టైగర్', 'సుప్రీమ్', 'జై లవ కుశ', 'తొలిప్రేమ' వంటి విజయవంతమైన చిత్రాలతో అగ్ర కథానాయికగా ఎదిగారు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ చిత్ర పరిశ్రమల్లోనూ నటిస్తూ తన కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.